సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

**తేదీ: 19/11/2018**

# ముంబైలో భారతీయ రిజర్వ్ బ్యాంక్, కేంద్రీయ బోర్డ్ సమావేశం

భారతీయ రిజర్వ్ బ్యాంక్, కేంద్రీయ బోర్డ్ ఈరోజు, ముంబైలో సమావేశమయ్యింది. బాజెల్ మూలధన నియంత్రణా వ్యవస్థ (Basel regulatory capital framework); ఒత్తిడికి లోనైన ఎమ్ ఎస్ ఎమ్ ఇ ల పునర్వ్యవస్థీకరణ (restructuring of MSMEs); బ్యాంకుల స్వస్థతకు, తక్షణ దిద్దుబాటు చర్యల వ్యవస్థ (పి సి ఎ, Prompt Corrective Action Framework); మరియు రిజర్వ్ బ్యాంక్ ఆర్థిక మూలధన వ్యవస్థలపై (ఇ సి ఎఫ్, Economic Capital Frame work) చర్చలు జరిగాయి. ఇ సి ఎఫ్; సభ్యత్వం; భారత ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ కలిసి నిర్ణయించవలసిన నిబంధనలు, పరిశీలించడానికి, ఒక నిపుణుల సంఘాన్ని నియమించవలెనని, బోర్డ్ నిర్ణయించింది. మొత్తం 250 మిలియన్ రూపాయిల వరకు రుణపరిమితి కలిగి, ఒత్తిడిలోనున్న ఎం ఎస్ ఎం ఇ రుణగ్రహీతల రుణాలను, పునర్వ్యవస్థీకరణ చేయుటకు పథకాన్ని ప్రవేశపెట్టాలని, బోర్డ్, రిజర్వ్ బ్యాంకుకు సూచించింది. అయితే, ఆర్థిక స్థిరత్వానికి అవసరమయిన నిబంధనలు విధించాలని హెచ్చరించింది. సి ఆర్ ఎ ఆర్, మార్పులేకుండా, 9% గానే ఉంచాలని బోర్డ్ నిర్ణయించింది. కేపిటల్ కన్జర్వేషన్ బఫర్ (Capital Conservation Buffer) ఆఖరి విడత 0. 625% అమలుకు సమయం, మరొక సంవత్సరం, అనగా మార్చ్ 31, 2020 వరకు, పొడిగించడానికి బోర్డ్ అంగీకరించింది. పి సి ఏ పరిధిలోగల బ్యాంకుల విషయం, రిజర్వ్ బ్యాంక్ ఆర్థిక పర్యవేక్షణా మండలి (బోర్డ్ ఫర్ ఫైనాన్షియల్ సూపర్విషన్, Board for Financial Supervision, BFS), పరిశీలించాలని నిర్ణయించడం జరిగింది.

**జోస్ జె కత్తూర్**
**చీఫ్ జనరల్ మానేజర్**

**పత్రికా ప్రకటన: 2018-2019/1165**